ప్రజాశక్తి

Vol. 2, no. 69

(Mar. 14, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 69

(Mar. 14, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486 — 4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 14-3-47 శుక్రవారం [సంచిక 39

బీహారులో గాంధీజీ సంచారం

పాట్నా, మార్చి 12

నేటినుంచి మహాత్మాజీ కల్లోలాలవలన నాశనం అయిన ప్రదేశాలను చూడడానికి బయలుదేరారు. కాని, ఆయన సంచారం మే 17 వ గాని సరిగ్గా ప్రారంభంకాదు. అరోజు మొదలుకొని బీహారులో విశేషంగా సంచారం చేస్తారు.

నేడు కుమారపుర్ అనే గ్రామంవెళ్ళి గాంధీజీ సాయంకాలానికి పాట్నా తిరిగివచ్చారు. మంగళ్ చెరువువద్ద బహిరంగసభలో గాంధీజీ ఉపన్యసించారు.

హిగ్గిన్‌బాథమ్స్‌లో 'ప్రజాశక్తి'

ప్రజాశక్తి దినపత్రికను బెజవాడ, గుంటూరు, గుడివాడ, తెనాలి, ఏలూరు, గోదావరి, సామర్లకోట, ఒంగోలు, గూడూరు, గుంటకల్, బళ్ళారి, విజయవాడ, ... రైల్వేస్టేషన్లలోని హిగ్గింబాథమ్స్ పుస్తకాలలో అమ్ము దానికి ఏర్పాట్లుచేశాం. పాఠకులు గమనించ ప్రార్థన.

— మేనేజరు.

పంజాబు విషమస్థితికి గవర్నరుడే బాధ్యత

సంఘటనలపై విచారణ జరగాలి

దివాన్ చమన్‌లాల్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 10

కేంద్రశాసనసభ్యుడు దివాన్ చమన్‌లాల్ పంజాబు నుండి నిన్నరాత్రి తిరిగివచ్చారు. ఈరోజున విలేఖరుల సభలో ఇలా తెలియజేశారు:

"పంజాబు సంఘటనలగూర్చి బహిరంగ విచారణ జరగాలి. పైకిమాత్రం శాంతిఏర్పడాలంటూ ఈతగాదాలను రెచ్చగొడుతున్నవారు ఎంతపెద్ద అధికారంలో ఉన్నప్పటికి శిక్షితులు కావాలి. రహస్యంగా కొట్లాటలు రెచ్చగొట్టిన ఉద్యోగుల్ని శిక్షించాలి. ఈలోగా ఏమాత్రం మానవత్వమున్నవారైనా శాంతి సామరస్యాలకై పనిచేయాలి.

"పరిస్థితి బాగుపడుతుండగా మంత్రివర్గాన్ని తొలగించి 93 సెక్షన్ ఎందుకు పెట్టవలసివచ్చిందో నేను చెప్పలేను. అసలు శాంతిస్థాపనకు పంజాబులో అన్ని మతాలవారికి ప్రాతినిధ్యం గల ప్రభుత్వం ఏర్పడాలి. కాని ఇది అఖిలభారత సమస్యలకు సంబంధించింది. కాబట్టి వెంటనే మత విద్వేషాలను రూపుమాపాలి. ఇది ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా చూడాలి.

గవర్నర్ కుట్రలు

"ఖిజార్ లీగుతో కలిసి మంత్రివర్గం ఏర్పాటు చెయ్యాలని గవర్నర్ పట్టుబట్టడం మూలంగానే అతను రాజీనామా ఇచ్చాడు. అసలు గవర్నరుకు వైస్రాయి నుండి ఈవిషయంలో ఏమిఆజ్ఞలువచ్చాయోఎవరంతటవారు ఊహించుకోవచ్చు. ఏమైనా రాజీనామావల్ల పరిస్థితి విషమించింది. లీగు మంత్రివర్గం ఏర్పరచడం కూడ సాధ్యపడదు.

"పంజాబు గురుద్వార ప్రబంధ కమిటీ నాయకుడు లాబ్‌సింగు శాంతిదళంలో పని చేస్తుండగా తీవ్రంగా గాయపడ్డాడు. ఇప్పటి నష్టంగూర్చి ఇచ్చే లెక్కలన్నీ చాలా తక్కువ అంచనాలుగా ఉన్నవి.

గవర్నర్ చాడీకోరుతనం

"ముస్లిం నేషనల్‌గార్డ్సు లాహోరులో పోలీసు దుస్తులతో తుపాకులు పట్టుకొని తిరుగుతున్నారని తెలిసినట్లు గవర్నరే కాంగ్రెసు మంత్రులకు తెలిపాడు. ఇళ్ళలోని గోడలపై నెత్తురు మరకలు చూడావని అతనే చెప్పాడు. అంటే అదేపనిగా పోలీసులు కాల్పులు సాగించారన్నది వాస్తవం."

కొట్లాటలు ఆగేవరకు రాయబారాలు కుదరవు

మాస్టర్ తారాసింగ్ ప్రకటన

లాహోరు, మార్చి 12

సిక్కునాయకుడు మాస్టరు తారాసింగు ఇలా ప్రకటించాడు:

"పంజాబుఅంతర్యుద్ధంలో పడిపోతోంది. ఇప్పటికొట్లాటలు ఆగిపోయేవరకు లీగుతో రాయబారాలకు నేను సిద్ధంగాలేను. లీగు పెట్టి మాకొ కొన్నిషరతులకు ఒప్పుకోవాలని లీగుచూస్తూంది. లీగు ముందు కొట్లాటలు ఆరంభించిందికాబట్టి తన అనుచరులను ఈ అల్లరులు చేయవద్దని వారే విజ్ఞప్తి చేయాలి. సంయుక్తంగా శాంతి విజ్ఞాపనలు అనవసరం.

"ముస్లిములు పెత్తనమున్న మంత్రివర్గం మాకిష్టంలేదు. వారికి అన్నిపార్టీల ప్రభుత్వం ఇష్టమైతే పోయిన మంత్రివర్గంలోనే చేరివుండవచ్చునుగదా. పదేళ్ళుగాముస్లింప్రధానే ఈ రాష్ట్రంలోఉంటున్నాడు. ఈతూరి సిక్కు ప్రధాని కావాలి."

మాందాత్‌సింగ్, భీమసేనసచార్ ఈరోజు గవర్నరుతో సంభాషించారు. అషిక్‌హుసేన్ అనే ప్రముఖలీగునాయకుడు శాంతిప్రయత్నాలకై ముల్తాన్ వెళ్ళాడు. లీగు కార్యాచరణ సంఘం నిన్న సమావేశమై ఆ నిర్ణయాను సారమే శాంతిస్థాపనకు వీరు పనిచేస్తున్నారు.

12 గ్రామాలింకా తగులబడుతున్నవి

రావల్‌పిండి పరిస్థితిపై బలదేవసింగ్ ప్రకటన

లాహోరు, మార్చి 12

తాత్కాలిక ప్రభుత్వసభ్యుడు బలదేవసింగ్ విమానంలో ఈరోజు రావల్‌పిండికి వెళ్ళివచ్చాడు. ఆయన ఇలా చెప్పాడు:

"రావల్‌పిండి పట్టణంచుట్టూరా ఉన్న పన్నెండు గ్రామాలింకా తగులబడుతూనే ఉన్నవి. మిలటరీ అదనంగా అక్కడికి పంపుతున్నారు. దోపిడీలు, దాడులు జరుపుతున్నవారు పఠానులు కాదు, కేవలం ఆ ప్రాంతాల గ్రామస్థులే రావల్‌పిండిజిల్లా అంతటా కొట్లాటలు వ్యాపించాయి.

నష్టంగూర్చి అంచనా వేయలేము

"ఇప్పటికీ శవాలుబయటికి లాగుతున్నారు కాబట్టి ఎంతమంది చనిపోయారో, ఎందరికి దెబ్బలు తగిలాయో చెప్పడం కష్టం; ఆస్తినష్టాన్నికూడ అంచనావేయలేము వేలకొలది కాందిశీకులు గ్రామాలనుండి రావల్‌పిండికి వస్తున్నారు."

బలదేవసింగు రేపు ముల్తాన్ ప్రాంతానికి వెడతాడు.

గ్రామప్రాంతాలలో విషమస్థితి

లాహోరు, మార్చి 12

రావల్పిండి గ్రామప్రాంతాలలో పరిస్థితి విషమించింది. మిలిటరీ పెద్దఎత్తున వెళ్ళుతున్న ఈశాన్యప్రాంతంలో కొంత శాంతించింది.

అటక్ జిల్లాలోపరిస్థితి ఏమీ బాగుపడలేదు. చాలచోట్ల దోపిడీలు జరుగుతున్నవి. ఇళ్ళకు నిప్పుపెడుతున్నారు.

భార్వాల్ అనే గ్రామాన్ని (షాపూర్ జిల్లా) సాయుధులైన రౌడీలు చుట్టుముట్టారు పోలీసులు తుపాకులుకాల్చి వారిని చెదరగొట్టారు.

ముల్తాన్ ప్రాంతానికి మిలిటరీ వెడుతున్నది. చాలమందిని అరెస్టు చేస్తున్నారు. లోహ్రాన్‌లో కొట్లాటలు అపగలిగారు.

లాహోరుపట్టణం శాంతంగా ఉంది. శాంతికోసం అన్నిమతాలవారు ప్రయత్నిస్తూ ప్రజలను ఉద్బోధిస్తున్నారు.

మైన్‌వాలి పట్టణాన్ని మార్చి 11 వ తేదీ ఉదయం పదివేల మంది సాయుధులైన వ్యక్తులు చుట్టుముట్టారు. క్షావి, వార్ధి దాడి ప్రయత్నాలేమీ సాగలేదు.

అధికారాంధులు కారాదు

అసెంబ్లీపార్టీ మీటింగులో కృపలానీ

మద్రాసు, మార్చి 12

నిన్న సాయంకాలం మద్రాసు కాంగ్రెసు అసెంబ్లీపార్టీ సమావేశంలో మాట్లాడుతూ శ్రీయుత కృపలానీ ఈ విధంగా చెప్పారు:

"సేవ, త్యాగం మూలంగా కాంగ్రెసువాదులు ప్రజాభిమానాన్ని పొందారు. క్రైస్తవ లాఠీలే ప్రతిఫలంగా ముట్టినంతకాలంసరిగ్గానే వుంది. కాని అధికారంచేతిలోకి వచ్చేటంతకు లోపాలన్నీ బయటపడుతున్నాయి. అధికారం కళ్ళుకప్పేసింది. ఒకరిమీద ఒకరు కత్తులు దూస్తున్నారు. ప్రజాసేవకు అధికారం, పదవులు ఒక సాధనం మాత్రమేనని వారు గుర్తించాలి"

ఫిబ్రవరి 28 న కొత్తపార్టీ నాయకుని ఎన్నుకొంటూ కాంగ్రెస్ పార్టీసభ్యులు జరిపిన సమావేశం న్యాయసమ్మతంకాదనీ, అయినా అధికసంఖ్యాకులకు ఇష్టంలేదుగనక ప్రకాశం గారు పార్టీ నాయకత్వానికీ, ప్రధాని పదవికీ రాజీనామా ఇవ్వవలసినదేననీ కాంగ్రెసు వర్కింగు కమిటీ తీర్మానించినట్లు చెప్పారు.

వర్కింగుకమిటీ చెప్పినట్లు ఒడబడివుండడానికి ప్రకాశంగారు తమ సంసిద్ధత తెలిపారు. గవర్నరురాగానే తమరాజీనామా ఇచ్చివేస్తామని చెప్పారు. (15 వ తేదీ)

కొత్తనాయకునిఎన్నుకొనేందుకుఅసెంబ్లీ పార్టీమీటింగు మార్చి 21 న జరుగుతుందనీ, ఆరోజున తాముకూడా సభకు వస్తామనీ చెప్పారు.

మార్చి 21 కొత్త పార్టీనాయకుని ఎన్నుకున్నతర్వాత ఏర్పడబోయే కొత్త మంత్రివర్గంలో 12 గురు మంత్రులకంటే ఎక్కువ వుండరాదని కాంగ్రెస్ పార్లమెంటరీ సబ్‌కమిటీ వుద్దేశమట.

అభివృద్ధి నిరోధకులకు అండగా నిలబడతాడట

అమెరికా అధ్యక్షుని నిర్ణయం

బ్రిటన్ ఆ బాధ్యతను నిర్వహించజాలదు

వాషింగ్టన్, మార్చి 12

గ్రీసు, టర్కీ దేశాల్లో ఇప్పుడున్న ప్రభుత్వాలను నిలబెట్టడానికి అమెరికా ధనసహాయము, ప్రవీణుల సహాయం, మిలిటరీ సహాయం చేయాలంటూ అమెరికాఅధ్యక్షుడు ట్రూమన్, శాసనసభలో ఈవేళ చాల ముఖ్యమయిన ఉపన్యాసం చేశాడు.

యూరప్‌లోను, ఇతర ప్రాంతాల్లోనూ, అభివృద్ధి నిరోధక వర్గాలను బలపరచడానికి అమెరికా ప్రభుత్వం తన సర్వశక్తులను ఉపయోగించనిశ్చయించిందని ఈఉపన్యాసం విశదం చేస్తుంది. ఆ పని చేయగల బలం బ్రిటనుకికలేదు; అమెరికాదే ఇక ఆ బాధ్యత అని ట్రూమన్ స్పష్టంగా చెప్పాడు. యూరప్‌లోని మిగిలిన దేశాల్లో కూడా ప్రజాస్వామికోద్యమం వ్యాపిస్తే అమెరికాకు ప్రమాదం అన్నట్లు ట్రూమన్ మాట్లాడాడు.

సోవియటు, కమ్యూనిస్టుల ఒత్తిడి వలితంగా తూర్పు యూరప్‌దేశాల్లో స్వల్ప మైనారిటీ వర్గాలు నిరంకుశ పరిపాలన సాగిస్తున్నవంటూ, అక్కడి ప్రజా ప్రభుత్వాలను గురించి పీచంగా వ్యాఖ్యానించాడు.

ట్రూమన్ ఇలా అన్నాడు:

"నేను తీసుకోదలచిన సమస్య మ... విదేశాంగ విధానానికీ, దేశ... ముఖ్యమైనది. గ్రీకు ప్రభుత్వా... తదితర సహాయం చేయాలన్న ... మీ ముందుంచుతున్నాను.

"గ్రీసు స్వతంత్రదేశంగా ని... బయటనుండి సహాయం ... గ్రీసులోని అమెరికా అధికారుల ... పంపారు. గ్రీకు ప్రభుత్వంకూడా ... లను బలపరచింది."

మొదటినుండీ గ్రీసు పేదదేశమనీ ... కొత్త పరిశ్రమలు, రైల్వేలు మొద... వాటిని జర్మన్లు ధ్వంసం చేశారనీ ... మొనలి ... కార్చాడు. దేశం... కమ్యూనిస్టులు ఈ దీనావస్థను ... గించుకొని అరాజక పరిస్థితులను ... జూచారంటూ ట్రూమన్ చరిత్రను ... వరచ ప్రయత్నించాడు. అందువ... గ్రీసులో పునర్నిర్మాణానికి అవకాశం ... పోయిందట. ఆహార మ్యా... కొనుక్కోలేని స్థితిలో ఉన్నదట. ... నట గ్రీకు ఫాసిస్టుప్రభుత్వం ధనసహా... కోరింది.

పరిపాలనలోకూడా జోక్యం కలిగించుకోవాలట

"ఈ ధనసహాయంతో స్వయంపో... మైన ఆర్థికవ్యవస్థను నిర్మించి పరిపా... పరిదిద్దడానికి కావలసిన ప్రభుత్వ ... లను ఆర్థిక, శాస్త్ర నిపుణులనుకూడా ... పంపించవలసిందని గ్రీకుప్రభుత్వం కోరింది. ... విషయాన్ని ప్రధానంగా గమనించాలి. ఒక్క ధనసహాయమేకాదు. ఆడబ్బు ... ప్రజాతంత్ర పునర్నిర్మాణానికి పూర్తి ఉపయోగపడేలా తోడ్పడాలని కూడా గ్రీకు ప్రభుత్వం కోరింది"

దేశంలో యీ దుస్థితికి మూలకార... మయిన ఫాసిస్టు ప్రభుత్వాన్ని ప్రతిఘటిం... పోరాడుతూన్న గెరిల్లాలపై ట్రూమన్ ఈవిధంగా అక్షతలు చల్లాడు:

"కమ్యూనిస్టుల నాయకత్వంకింద కొన్ని వేలమంది దౌర్జన్యకారులు ఆయుధాలు... ప్రభుత్వాన్ని ధిక్కరిస్తున్నారు. వీరి చర్య... వల్ల గ్రీసు ఉనికికే భంగం కలుగుతూంది.

గ్రీకు ప్రభుత్వానికి తోడ్పడగలది ఒక్క అమెరికాయే

"వీరి ప్రమాదాన్ని ఎదుర్కొనగల ... గ్రీకు ప్రభుత్వానికిలేదు. దానిసైన్యం ... చిన్నది. ఆయుధాలు చాలవు. దేశం... శాంతి భద్రతలను కాపాడాలంటే దీని... కావలసినంత ఆయుధసప్లయి అత్యవసరం ఆ సహాయం ఒక్క అమెరికాయే చేయగలదు. ప్రజాతంత్రయుతమైన ప్రస్తు... గ్రీకు ప్రభుత్వానికి ఈ సహాయాన్నందివ్వగల దేశం మరేదీలేదు. మిత్రరాజ్యసమితి కూడా సహాయం చేయగల స్థితిలోలేదు.

బ్రిటన్ దుర్బలమయి పోయింది

"ఇంతవరకు గ్రీసు ప్రభుత్వానికి బ్రిటన్ సహాయం చేస్తూవచ్చింది. కాని, ఈ నెల 31 వ తేదీ తర్వాత ఏమీ సహాయం చేయలేదు. ఒక్క గ్రీసులోనే కాకుండా ప్రపంచంలో అనేక ఇతర ప్రాంతాల్లో కూడా బ్రిటన్ తన బాధ్యతలను చాలవరకు తగ్గించుకోవడమో, పూర్తిగా వదులుకోవడమో చేయవలసిన పరిస్థితు లేర్పడ్డాయి." (శేషం...)

హిందూ-ముస్లిం సహకారానికి సమాన ప్రాతిపదికే లేదట

జనాబ్ జిన్నా ప్రకటన

బొంబాయి, మార్చి 11

జనాబ్‌జిన్నా ముస్లిం విలేఖరుల సభలో ఇలా ఉపన్యసించారు.

"లక్షలాది ముస్లింలకు గౌరవప్రదమైన పరిష్కారం పాకిస్తాన్ ఒక్కటే గాని మరేదీ కాదు. మనం సంఘటితులం కావడంకన్నా వేరేమార్గం లేదు.

"మనం మన కాళ్ళమీదనే నిలబడాలి. మన ఆదర్శం, సిద్ధాంతం, మన విధానం అన్నీ హిందూసంస్థలకు విభిన్నమైనవే కాక విరుద్ధమైనవి కూడ. ఇవి రెంటినీ కలపడం, వీరిద్దరూ కలిసి పనిచేయడం అసలు సాధ్యంకాదు. సహకారానికి తగిన సమాన ప్రాతిపదిక లేదు.

"నేను పదేళ్ళుగా ఈ సంగతులు చెబుతున్నాను. నాదేదో ఊహాగానమనేవారు. పాకిస్తాన్ అంటే అపహాస్యం చేశారు. కాని పాకిస్తాన్ తప్ప గౌరవప్రదమైన మరో పరిష్కారమార్గంలేదు. మనలో ఇతరులు వచ్చి జోక్యంచేసుకుని తగాదాలు లేపెట్టకుండా చూడండి. మన సంగతి చూచుకోవడము మనపనేకాని ఇతరులకు ఇందులో జోక్యంలేదు.

"మనలో విభేదాలు కల్పించడానికి ఇతరులు ప్రయత్నించి విఫలులయ్యారు." తర్వాత పత్రికా రచయితల ప్రాముఖ్యాన్ని వివరించి ఇలా అన్నారు: "ముస్లిం లీగు రానురాను బలవత్తర మవుతున్నది. మన మందరం ఏకీభావంతో నడిచినట్టయితే పాకిస్తాన్ సాధించగలుగుతాం."

సరిహద్దురాష్ట్రంలో కొట్లాటలు

ఖన్నాను హత్యచేసేప్రయత్నం

పెషావర్, మార్చి 12

సరిహద్దు రాష్ట్ర ఆర్థిక మంత్రి మోహన్‌చంద్ ఖన్నాను ఎవరోచంపాలని యత్నించి విఫలు లయ్యారు.

ఖన్నా సాయంత్రం ఇంటి వరండాలో కూర్చుని ఉండగా రివాల్వరుతో ఎవరో కాల్చారు. కాని ఆయనకు దెబ్బ తగులకుండా తప్పించుకున్నారు.

పెషావరులో మిలిటరీ గస్తీ తిరుగుతున్నది. నిన్న సభ్బరిని పొడిచివేయడం జరిగింది. ఒకరు తుపాకిదెబ్బతో చనిపోయారు. మతన్ని మొదలైన మూడు గ్రామాలలో ప్రార్థనాస్థలాలు కాల్చివేయబడినవి. ముగ్గురు కొట్లాటల్లో చనిపోయారు. అయిదుగురు కనిపించడంలేదు.

బలవంతగా మతం మార్చడం సాగుతున్నది. హజారాజిల్లాలో పరిస్థితి ఆందోళనకరంగా పరిణమించింది, మిలిటరీ పంపించబడింది.

రైల్వేదారిని అడ్డగించారని విన్న మిలిటరీ కాల్పులు సాగించింది. అందులో ఒకరు చనిపోయారు. పదిమందికి దెబ్బలు తగిలాయి.

Microfilmed from photocopy

చేనేత నాయకులు నిర్దోషులు

చేనేతకాంగ్రెసు రౌడీలకు జరిమానాలు

దొంగ కేసులు పోలీసులు బనాయించారని పెద్దాపురం కేసులో జడ్జి తీర్పు

పెద్దాపురం, మార్చి 10

...గేజా కాకినాడ సబ్‌కోర్టులో సబ్‌జడ్జి ...తీర్పుచెప్పుతూ, నేరం ఆరోపించబడిన ...ను నిర్దోషులని, చేనేత కాంగ్రెసువారి ...మగ్గాలను కమ్యూనిస్టులు బయట ...చేతనూ, పోలీసులు బియ్యంబస్తాలు ...తుంగా (బ్లాక్ మార్కెటునుండి) తమకు ...కగా కమ్యూనిస్టులు పట్టుకోవడంచేతను, ...ది, యీ కేసు పెట్టబడ్డదని చెప్పి సబ్ ...కేసు కొట్టివేశారు.

...శ్రీని చేనేత పారిశ్రామికసంఘ నాయ...ట్టారని ఆరోపిస్తూ పెట్టినకేసున్నూ, చేనేత ...నువారు ఉపసంహరించుకొన్నారు.

...నిక చేనేతసంఘ కార్యదర్శిని చేనేత ...ను రౌడీలు కొట్టినసందర్భంలో (ప్రజా...ప్రచురింపబడింది) పెట్టినకేసుపై, ...చేనేతకాంగ్రెసు రౌడీలు యిద్దరికి ...చొ॥ జరిమానా విధించారు.

...కేసులో చేనేతసంఘంవారి తరపున ...రామారావు, అల్లూరు విశ్వనాధంగార్లు ...) సమర్థంగా వాదించారు.

...ంగ వ్యాపారానికి పోలీసుల మద్దతు

...పురంలో, 12—7—46 వరిరాత్రి, ...లు 6 బియ్యంబస్తాలు బ్లాకుమార్కె... తెస్తుండగా, కమ్యూనిస్టులు పట్టుకుని ...గు ఆఫీసరుకు అప్పగించారు. ...లో పోలీసు అధికార్లు రేషనింగు ఆఫీ...కమ్మకైనా, అన్యాయంగా కూలికి ...బందినాయికులన్నావేసి, ప్రజాపీడకు ...ద్దరు పోలీసులను వదిలివేసారు. ...గేజబువంపకంలోకూడా కమ్యూనిస్టులు ...వ్యాపారస్తులను పట్టుకున్నారు. ఒక ...ని బద్దలైనప్పటికీ పోయింది ...మ్ములు వాలంటీర్లుగా, ప్రజలకు దగ్గిర ...బద్ద పంపకం చేయించారు.

చేనేత నాయకుని ...లవగులకొట్టారు

...సందరు వెంట చేనేత కాంగ్రెసులో ...మగ్గాల గురించి బి. ఏ. టి. ఏ. కి. ...వర్సుగా, అయినవచ్చి, వీరక మూర్తిరావు ...చేనేత కాంగ్రెసు పర్కింగుకమిటీ ...ఇంట్లో లిక్కాంగమగ్గాలు తీసివేసారు. ...కక సాధించాలనే స్థితివచ్చి, చేనేత ...ను కార్యదర్శి అల్లిక చినపీరభద్రం ...పెద్దాపురం తాలూకా చేనేత సంఘ ...బొమ్మన బివ్వరాజు ము, ...9-46 వ అర్ధరాత్రి ఒంటరిగా చూచి ...కొట్టారు. తరువాత యిదికోర్టులో ...ది. అల్లిక చినవీరభద్రం వగైరా ...కోర్టులో అభ్యాపాలు వేసారు.

దొంగ కేసులు

...వగులగొట్టగానే ప్రజలలో చేనేత ...ను అంటే తీవ్రఅసంతృప్తి పెరిగింది. ...రాత్రి కమ్యూనిస్టులే చేనేతకాం...పిని కొట్టారని కేసుపెట్టారు. తరువాత ...చేనేతకాంగ్రెసువారేవుపసంహరించు...ను.

...కొత్త ప్రయత్నం చేయువారారు. ...46 రు60లు కమ్మరుచేసే తమఆఫీసు ...కామే తగులబెట్టకొని, 14 మంది ...విమ్ములు తగులబెట్టారని పోలీసులకు ...చ్చారు.

చేనేత కాంగ్రెసు - ...లీసుల కలయిక

...పురం సబ్‌ఇన్స్‌పెక్టరు ఇది అవ...తీసుకుని, బియ్యం పట్టుకొన్నందుకు ...ంది 14మందిని అరెస్టుచేసి, పెద్దాపురం ...లో వెంకోజాల పెద్ద నానాబధలు ...కేసుకూడా పెట్టారు యీ కేసు ...సబ్‌మేజిస్ట్రేటు విచారించి కాకినాడ ...జడ్జికోర్టుకు పంపారు. ...కేసు అభిప్రాయాన్ని ...న్నారు. ...కాంగ్రెస్ ...న్నారు. 14 గురు ముద్దాయిలూ, ...లమీదపెట్టిన ఈ కేసు అక్రమమని, 14 ...నేరం చేయలేదని అభిప్రాయం ...సంగా చెప్పారు. జడ్జిగారి తీర్పు పైన ...వబడింది.

న్యాయచట్టాలపట్ల వర్తకుల నిర్లక్ష్యం

పొగాకు రైతులకు విజ్ఞప్తి

గుంటూరు, మార్చి 7

గుంటూరుతాలూకా రైతుసంఘఅధ్యక్షుడు కొల్లూరు వెంకటేశ్వర్లుగారు ఇలా ప్రకటిస్తున్నారు:

గుంటూరు పొగాకు మార్కెట్ కమిటీ తీర్మానం ప్రకారం పొగాకుచెక్కు తూకంలో పట్టలు, కొనతారంక్రింద రెండు పొన్లుమాత్రమే తీసివెయ్యాలి. ఆ రెండుపొన్లు తీసివేసిపట్టలు కొన రైతుకివ్వటమో, లేక వాటి ఖరీదు యివ్వటమో చెయ్యాలి. కాని కొన్నిచోట్ల వ్యాపారస్తులు మూడుపొన్లు తీసివేస్తున్నట్లు, కొన్నిచోట్ల పట్టలు కొన తిరిగియివ్వమంటున్నట్లు మరికొన్నిచోట్ల చాలా తక్కువ ఖరీదు యిస్తున్నట్లు తెలుస్తున్నది. ముఖ్యముగా ఇంగ్లీషు పెట్టుబడిదారుల ఐ. యల్. టి. డి. కంపెనీలు జిల్లాలోవున్న అన్ని బ్రాంచీలలో పట్టలు మూడు గ్రేడులుగా ఏ బి. సి. అని తేర్చి బహు తక్కువఖరీదు యిస్తున్నట్లు మార్కెట్ కమిటీకి పిటీషన్లు పంపుతున్నారు. ఐ.యల్. టి. డి. కంపెనీలలో 'ఎ' క్లాసు పట్టకు 0—3—0, 'బి' క్లాసుకు 0—1—6, 'సి' క్లాసుకు 0—0—9 యిస్తున్నారు. యిది చాలా అక్రమం. యీ ఖరీదుల్లోకూడా 110 కి 80 పట్టలకు 0-0-9 చొ॥ ఇవ్వటం మరీఘోరం. ఈరోజుమార్కెట్లో ఎక్కడా పైఖరీదుకుపట్టలు దొరుకుటలేదు. మార్కెట్లో మొదటిరకం పట్ట 0-4-0 రెండవరకం పట్ట 0—3—0 మూడవరకం పట్ట 2-0-6 అమ్ముతున్నవి. పై పరిస్థితులు చూస్తే వ్యాపారస్తులు రైతులకు చట్టం అంగీకరించిన హక్కులనుగూడా గుర్తించినట్లు లేదు. కాన రైతులు ఒక విషయాన్ని గ్రహించాలి. చట్టం లేకపోతే ప్రత్యక్షంగా, చట్టంవుంటే పరోక్షంగా దోపిడీదారు లెప్పుడూ దోచుకోటానికి ప్రయత్నం చేస్తూనేవుంటారు. ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సంపాదించుకున్న తమ హక్కులను తృణీకరించటం రైతాంగం సహించగూడదు ప్రతి రైతు తను మార్కెట్లో ఎంతధరకు పట్టలు కొంటున్నాదో ఆ ధరను నిరక్ష్యంతరంగా రాబట్టుకోవచ్చు అందుకు రైతాంగమంతా ఏకంగా నిలబడి పోరాడవలెనని కోరుచున్నాను.

విద్యార్థికాంగ్రెసు నాయకుని రాజీనామా

రాష్ట్ర విద్యార్థికాంగ్రెసు విచ్ఛిన్న కార్యక్రమానికి అసమ్మతి

గన్నవరం మార్చి 11

విద్యార్థి కాంగ్రెస్ అధ్యక్షుడు వి. వి. రామారావుగారిలా వ్రాస్తున్నారు:

రాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు, విద్యార్థి ఫెడరేషన్‌తో యెటువంటి పరిస్థితులలోను కలసి సభలు, సమ్మెలు చేయవద్దని సర్క్యులర్ జారీచేసింది రాష్ట్ర విద్యార్థికాంగ్రెస్ యీ ఐక్యతా విచ్ఛిన్న కార్యక్రమం యెందుకు అవలంబించిందో బోధపడుటలేదు. అంటే ఐక్యత సంభవించినచో తమ కార్యక్రమ విజవ్వరూపం బయటపడుతుందని ఇట్టి సర్క్యులర్ జారీచేసి విరంతరం విద్యార్థులలో ఐక్యతా విచ్ఛిన్న సంధానే అనుసరిస్తుందన్నమాట.

పై సర్క్యులర్‌నే తు. చ. తప్పకుండా స్థానిక సంఘం అమలులోకి తెచ్చింది. కాని నేను ఐక్యతా విచ్ఛిన్న కార్యక్రమంవల్ల విద్యార్థి వుద్యమానికి కలిగే నష్టాన్ని గుర్తించాను. సమ్మెను ఐక్యతతోనే నడిపి విజయం సాధించాం. ఇప్పుడైనా స్థానికసంఘం ఐక్య ఉద్యమంవల్ల లాభాలు తెచ్చుకోలేక రాష్ట్ర సర్క్యులర్‌ను ఆదర్శంగా పెట్టుకొని విద్యార్థి ఫెడరేషన్ వారితో ఏ విధమైన సంబంధం పెట్టుకోవద్దని, అట్లు సంబంధం వున్నవారిపై డిసిప్లనరీ చర్య తీసుకోబడునని ఆంక్షవిధించి రాష్ట్ర సంఘంకన్న ఒకమెట్టు పైకే వెళ్ళింది.

ఇట్లు రాష్ట్ర, స్థానిక సంఘములు ఐక్యతా వ్యతిరేక కార్యక్రమం ననుసరించుటచేత నాకుగల జిల్లా విద్యార్థి కాంగ్రెస్ కార్యవర్గ సభ్యత్వమునకు, స్థానిక విద్యార్థి కాంగ్రెస్ అధ్యక్ష పదవికి, నా ప్రాథమిక సభ్యత్వమునకు రాజీనామా 25 వ తేదీని ఇచ్చాను.

గండికోట బాదినగడ్డ సగిలేరు ప్రాజెక్టులు బడ్జెటులో చేర్చాలి

శాసన సభ్యులపై ప్రత్యేక బాధ్యత ఉందని రైతుసంఘ కార్యదర్శి హెచ్చరిక

జమ్మలమడుగు, మార్చి 9

కడపజిల్లా రైతుసంఘ ప్రధాన కార్యదర్శియైన శ్రీ యం. వి. నారపురెడ్డిగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

చాలాకాలంనుండి కరవుకాటకాలతో బాధపడుచుండిన కడపజిల్లా రైతాంగం ప్రాజెక్టుల నిర్మాణం కొరకు ఆందోళన జేస్తున్నది దీని ఫలితంగానే అన్వయిర్ల కాలంలో ప్రభుత్వం వీటి నిర్మాణంకొరకు ఎస్టిమేట్లను తయారుచేసింది కాని, అమలుజరపలేదు. ఇంతలో కాంగ్రెసు ప్రభుత్వం వచ్చింది. ప్రజలు తమ కోర్కెలు నెరవేరుతాయని ఆశించారు. కాని, కాంగ్రెసు మంత్రివర్గం తమ మొదటి బడ్జెటులో ఈ ప్రాజెక్టుల విషయం తలపెట్టకపోవడం జిల్లా ప్రజలను ఆశ్చర్యచకితులను చేసింది.

ప్రజల్లో చెలరేగిన ఈ అసంతృప్తిని గుర్తించి, కాంగ్రెసువాదులు శాసన సభ్యులు 47 వ సం॥ బడ్జెటులో ఈ జిల్లా ప్రాజెక్టుల నిర్మాణంకోసం డబ్బు కేటాయించేటట్లు చూస్తామని హామీఇచ్చారు. నంద్యాలలో ఆంధ్రోద్యమనాయకుడు శ్రీ హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షతక్రింద జరిగిన రాయలసీమ ప్రాజెక్టుల మహాసభలో వీటినిర్మాణం వెంటనే జరగాలని తీర్మానించడమైనది. రాజంపేటలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రంగాగారి అధ్యక్షతక్రింద జరిగిన జిల్లాఇరిగేషన్ కాన్ఫరెన్సులోకూడ వీటి నిర్మాణ అవశ్యకతనుగురించి మంత్రివర్గాన్ని తిరిగి హెచ్చరించారు. గత 7, 8 సంవత్సరాలనుండి జిల్లారైతుసంఘం తమ తీర్మానాల రూపంగాను, ప్రకటనలద్వారాను, రాయబారాలవల్లను ఈ విషయాన్ని పదే పదే ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చింది.

ఈ విధంగా అన్నిరంగాల నాయకుల ద్వారా అన్నివర్గాల ప్రజల్లోను ఆందోళన జరిగినప్పటికీ ఈ 47 వ సంవత్సరం బడ్జెటులో కూడ ఈ జిల్లా ప్రాజెక్టుల ప్రసక్తి తీసుకరాక పోవడం శోచనీయం. మంత్రివర్గంవారి ఈ ఉదాశీనత విధ్యం కరువుకాటకాలతో బాధపడుచున్న ఈ జిల్లారైతాంగానికి తీరని హాని కల్గిస్తున్నది.

జిల్లాలోని ముఖ్యప్రాజెక్టులు గండికోట, బాదినగడ్డ, సగిలేరు. వీటివల్ల దాదాపు ఒక లక్ష యాభైవేల ఎకరములకు నీరు పారుదల అవుతుంది. విశేషంగా కరువుకు గురిఅయ్యే జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, కమలాపురం బద్వేలు, రాజంపేట తాలూకాల్లో దాదాపు రెండువందల గ్రామాలకు నీరు సరఫరా అవుతుంది.

కాన వెంటనే ప్రజాప్రభుత్వం ఈ జిల్లా రైతాంగం యొక్క తీవ్రఅసంతృప్తిని ఆందోళనను గమనించి పై ప్రాజెక్టుల నిర్మాణానికి ఈ సంవత్సరపు బడ్జెటులో తగు వసతులు కల్పించాలని కోరుతున్నాము. వీటి నిర్మాణంలో జిల్లా శాసనసభ్యులపై ప్రత్యేక బాధ్యత ఉందని తెలియజేస్తున్నాను. జిల్లా రైతాంగము, అన్ని రాజకీయపార్టీలు కూడ వెంటనే మేల్కొని మన చిరకాల వాంఛితమైన పై ప్రాజెక్టుల నిర్మాణం సఫలీకృతం కావడానికి విరంతర ఆందోళన చేయవలసినదిగా విన్నవించుచున్నాను.

తిరణాలలో టోలుగేట్ల పన్ను రద్దుచేయాలి

నందికొట్కూరు మార్చి 8

గత సంవత్సరం తిర్హూరు తిరణాలలో కర్నూలు జిల్లాబోర్డు వసూలుచేయ బూనుకున్నటోలుపన్నును, అన్నిపార్టీలుకలిసి ఆందోళనచేసి రద్దుచేయించారు. కాని మరల యీ సంవత్సరం వసూలుచేయ బూనుకున్నట్లు తెలుస్తోంది. మహానంది తిరణాలలో యిప్పటికే వసూలుచేశారు. కాంగ్రెసు హయాములోకూడ వసూలు చేయడం అన్యాయమని అన్నిపార్టీలు ఆందోళన చేస్తున్నాయి. నందికొట్కూరుతాలూకా ఆహారసంఘము, తాలూకా రైతుసంఘము బీదలపై విధింపబడే యీ పన్నును రద్దు చేయాలని కరపత్రాలద్వారా ఆందోళన సాగిస్తున్నాయి.

రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ సమావేశం

బెజవాడ, మార్చి 9

ఆంధ్రరాష్ట్ర ఉపాధ్యాయఫెడరేషన్ జనరల్‌బాడి అత్యవసర సమావేశము 8-3-47 తేదీన శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్య, ఎం. ఎ. ఎల్. టి. గారి అధ్యక్షతన బెజవాడ మునిసిపల్ హైస్కూలు భవనములో జరిగింది. కృష్ణ, గుంటూరు, పశ్చిమ, తూర్పు గోదావరి, నెల్లూరు, విశాఖ జిల్లాలనుంచి దాదాపు 700 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు

అధ్యక్షుడు తన ఉపన్యాసమందు ఉపాధ్యాయులకు ప్రభుత్వం గావించిన అన్యాయమును వివరించుచూ, సమ్మె చేయవలసివస్తే పరిస్థితులు అనుకూలముగానున్నపుడే ప్రారంభించవలయునని తెలియజేశారు.

తరువాత గుడివాడ బోర్డుహైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. శేషాచార్యులుగారు యిలా ఉపన్యసించారు.

ప్రభుత్వం ఉపాధ్యాయులయెడ అవలంబించినపై బరి అక్రమంగాను, అవమానకరంగానున్నదనీ, దేశాభ్యుదయం ఉపాధ్యాయులపై ఆధారపడియున్నదనియు, ప్రభుత్వం యేవో కుంటిసాకులుచూపి ఉపాధ్యాయుల జీతాలు పెంచకపోవడం శోచనీయమనీ, ఉపాధ్యాయులు ఐక్యతతో తమ కోర్కెలను నెరవేర్చుకొనేందుకు పోరాటానికి సిద్ధపడాలని వివరించారు.

అనంతరం యీ క్రింది తీర్మానములు ఆమోదింపబడెను.

ఉపాధ్యాయుల వేతనములను, వారి విద్యాయోగ్యతలను, బాధ్యతలను, ప్రస్తుత జీవితావసర వస్తువుల ధరలను విచారించి తదనుగుణ్యముగా నిర్ణయించవలెనని ప్రభుత్వమును వారిని కోరుతూ ప్రత్యక్షపోరాటం ప్రారంభించుటకు ముందు, ఉపాధ్యాయులలో బాగా ప్రచారము చేయుటకుగాను ప్రతి జిల్లానుండి యిద్దరు ఉపాధ్యాయులను ఎన్నుకొని కార్యాచరణ కమిటీని నియమించవలెననే తీర్మానాలు చేశారు.

ప్రభుత్వ నూలుపంపకం పద్ధతివల్ల నానాటికీ అక్రమాలు పెరుగుతున్నవి

గుంటూరుజిల్లా చేనేతసంఘ తీర్మానం

వేటపాలెం, మార్చి 9

గుంటూరుజిల్లా చేనేత పారిశ్రామికసంఘ కార్యవర్గ సమావేశం యీనెల 6 తేదీన సంఘాధ్యక్షుడు శ్రీ దొంతు నాగయ్యగారి అధ్యక్షతన వేటపాలెంలో జరిగింది. ఈ క్రింది ముఖ్యతీర్మానాలు చేయబడినాయి.

1. చేనేత పారిశ్రామికుల నూలు పంపక విషయంలోని అక్రమాలను అరికట్టుటకు, కాంగ్రెసు ప్రభుత్వం గ్రామకమిటీలకు అధికారమిచ్చింది. ఐనాడుమొదలుండి ఈకమిటీలు పనిచేస్తున్నాయి. కాని యిప్పుడు అక్రమాలు పెరిగినవేగాని, తరగలేదు. కాంగ్రెసు మంత్రివర్గం, రాజకీయ పక్షపాతంతో, గ్రామకమిటీలను మోసగాండ్ర చేతుల్లోను, ప్రజాద్రోహుల చేతుల్లోను పెట్టింది.

లంచగొండికి అధికారం

ఉదాహరణలు: (1) వరపరావుపేట తాలూకాలో చేనేత పారిశ్రామికులను మోసం చేసి లంచాలు తాజేసిన సంవత్సరం దానిపై కేసులు నడుస్తున్నప్పటికీని మంత్రి కూర్మయ్య అతనికి మద్దతునిచ్చి అతని ద్వారానే కొత్తకార్డులను పంపకం చేయించారు.

(2) చీరాల, పేరాలల్లో పందలకొలది దొంగ రేషన్ కార్డులు అమలులో ఉన్న సంగతి జగద్విదితం. దొంగ కార్డుల సృష్టించినవారే గ్రామకమిటీలో వుండడంవల్ల నిజముగా నూలులేక బాధపడుతున్న చేనేత పారిశ్రామికులను ద్రోహంచేసి యీ మోసగాండ్రు నూలు అపహరిస్తున్నారు.

(3) సొసైటీలలో నేసేవారిలో కొందరికి కార్డులుకూడ వున్నాయి. ఈ అన్యాయాన్ని చేసేవారికి ఇంతకుముందు ఓకైనా వుండేది. ఇప్పుడు గ్రామకమిటీల్లో వాళ్ళుకూడ అధికారం వహించడంవల్ల ఆ భయంకూడ పోయింది. దొంగకార్డులు రద్దుచేస్తే, ప్రతినెలా 10 పౌన్లు వచ్చేది 12 పౌన్లుసప్లయి అవడానికి సాధ్యం అవుతుంది. మగ్గముండి కార్డులేక బాధపడుతున్న వారికి జీవనోపాధి కల్పించడానికి వీలు కలుగుతుంది. అందుచేత కార్డుల పంపకంలో బట్టనూలు కమిటీలు యీదిగువ సూచనలను పాటించునట్లు చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

(1) గ్రామ కమిటీ ప్రెసిడెంటు, ఆంధ్రరాష్ట్ర చేనేత పారిశ్రామిక సంఘంయొక్క చేనేత కాంగ్రెసుయొక్క యిద్దరి ప్రతినిధులను వెంటనుంచుకొని, మగ్గాలను వెంటనే తనిఖీచేసి, సరికొత్త లిస్టు తయారుచేయాలి. పేచీలు వచ్చినప్పుడు టి. సి. ఓ. స్వయముగా వెళ్ళి తనిఖీ చేయాలి

(2) యీ దావదు పిటీషన్లు వగైరాలను నెలంకొద్దీ వాయిదా వేయకుండా స్వయంగా టి. సి. ఓ. చూచి పరిష్కరించాలి.

కొత్త సొసైటీలకు ప్రోత్సాహం లేదు

రాష్ట్రప్రభుత్వం, కొత్త సొసైటీలను రిజిష్టరుచేస్తామనీ 'సొసైటీల్లో' కార్డులున్న మగ్గాలను చేర్చుకోవచ్చుననీ వుత్తరువులు చేసింది. కాని, గుంటూరుజిల్లా 82 గ్రామాలవారు 82 క్రొత్త సొసైటీలను యేర్పరచేందుకు సెంట్రల్ బ్యాంకులో డబ్బు కట్టినారు. కాని వానిలో సగంమాత్రమే అర్జనైజ్ చేయబడినాయి. చేసినవానిలో కొంది సొసైటీలకే రిజిష్టరైనట్లు అర్ధరు వచ్చింది. రిజిష్టరు చేయబడిన వానికికూడ నూలు సప్లయి లేదు. మూడునెలల క్రిందటనే యీ అర్డర్లు వచ్చి యిలా జాగుకావడానికి తగు కారణాలు కనబడవు.

కొత్తమగ్గాలకు నూలులేదు

ఇలాగే పాత సొసైటీల్లో కొత్తగా చేర్చు కొన్న మగ్గాలకుకూడ నూలుసప్లయి లేదు ప్రతినెలా కొత్తమగ్గాలు ఎన్ని చేర్చింది తెలియజేయుమని డిపార్టుమెంటు నుండి సర్క్యులర్లు వస్తున్నాయి లోగడ చేర్చు కొన్న వానికే నూలుసప్లయి కానప్పుడు కొత్తవాని విషయం అడగడం దేనికో బోధపడలేదు. ప్రభుత్వం యీ క్రింది చర్యలను వెంటనే తీసికోవాలి

1. కొత్త సొసైటీలను మార్చి నెలాఖరులోగా రిజిష్టరు చేయాలి.

2. రిజిష్టరైనవాటికి ఆలస్యం చేయకుండా నూలు సప్లయిచేయాలి

3 పాత సొసైటీలో కొత్తగా చేర్చు కొన్న మగ్గాలకు నూలు సప్లయిచేయాలి.

కేంద్రప్రభుత్వ కార్మికవ్యతిరేకత

కేంద్ర ప్రభుత్వం నిర్మించిన కార్మిక తగాదాల చట్టం, మద్రాసు ప్రభుత్వం జారీ చేసిన ప్రజారక్షణ చట్టమూ, కార్మికోద్యమాన్ని నాశనం చేయడానికి ఉద్దేశించబడినవని ఖండించబడ్డాయి. అ. భా. ట్రేడ్ యూనియన్ ఆదేశానుసారం మార్చి 16 న కనీసకోర్కెలదినం జరపాలని నిర్ణయించబడింది.

సాగులోకితెచ్చిన బంజర్లపై భూస్వాముల కన్ను

దౌర్జన్యాలు జరిగినా, పైరులు పాడైనా అధికారులు పట్టించుకోవడంలేదు

మదనపల్లి, మార్చి 1

మదనపల్లి తాలూకా పెంటుపాడు గ్రామంలోవున్న బంజరు భూమిని బయ్యన్న, ...గప్పఅనే యిద్దరు హరిజనులు సాగుచేసుకుంటున్నారు. కాని కట్టుదాని సుబ్బారావుఅనే ...రిక భూస్వామి ఆ భూమి తనదేనని ...తరపరచి 40 మంది రౌడీలను పంపి ...రిజనులను కొట్టించాడు. వారు గ్రామం... రైతులకి అన్యాయాన్ని గూర్చి చెప్పు...ది తాము కష్టపడి సాగుచేసిన భూమిలో ...న్నవిత్తనాలు చల్లుకున్నారు. ఇది చూచి ...భూస్వామి సహించలేక 60 మంది జనంతో ...మ్మిగావచ్చి మొలకెత్తిన జొన్నపైరు ...న్నివేసి పశువు దర్లించాడు. ఈ విషయాలు ...లియచేస్తూ సబ్‌కలెక్టరువద్దకు రైతుసంఘం ...తరపున రాయబారం వెళ్ళారు. "అనుమతి ...లేకుండా బంజరు దున్నకూడదు. మిమ్మల్ని ...వరైనా కొట్టితే కోర్టుకు పొండి" అని సబ్‌కలెక్టరు సమాధానమిచ్చాడు.

కరువు రోజులలో తిండికి గింజలు ...ండించుకునే పేదకూలీలకు బంజరుభూముల సాగుకు అనుమతి యివ్వకుండా కాలయాపన ...చేయడం అధికారులకు ధర్మంకాదని, ప్రభుత్వంవారి అధికాహారోత్పత్తి విధానానికే వ్యతిరేకమనీ రైతులు రాసిస్తున్నారు.

సాగుచేసిన బీదలకే పట్టాలు ఇవ్వాలి

రాజోలు, మార్చి 10

రాజోలు తాలూకా వ్యవసాయకూలీసంఘ ప్రధాన కార్యదర్శి గంజి నాగేశ్వరరావుగారు ఈవిధంగా వ్రాస్తున్నారు:

రాజోలు తాలూకా కత్తిమండ గ్రామంలో 16 యకరాల బంజరుభూమి వుంది. ఈ గ్రామ కాపురస్తులు చింతా మూలాస్వామి, గొల్లి వెంకన్న మొదలైన అగ్నికుల క్షత్రియులు 1944 లో రు 300 లు పెట్టుబడిపెట్టి ఒక యెకరం సాగులోకి తెచ్చారు. ఆ సంవత్సరం రు 19-14-0 లు పెనాల్టీకూడా ప్రభుత్వానికి చెల్లించారు. ఈ సంవత్సరం రు 350 పెట్టుబడిపెట్టి మరి 2 యెకరాలలో రెండవపంట వూడ్చారు. ఈ గ్రామంలోనే వున్న అల్లూరి చంద్రరాజు అనే భూస్వామి, అల్లూరి వెంకటరామరాజు కలసి ఈ బంజరును సాగుచేయడంలో మొదటినుండి ఎన్నో ఆటంకాలు కలగజేశారు. ఈ 16 యెకరాలను ఆక్రమించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటి కప్పుడే 3 కుటుంబాల పొలములలోని పైరు దూడలవల్ల నష్టమైంది. ఎంతో శ్రమ, శక్తి, డబ్బువెచ్చించి సాగులోకి తెచ్చిన అగ్నికుల క్షత్రియులకు, ప్రభుత్వం వెంటనే పై 16 యెకరాలకు పట్టాలివ్వించాలి. బంజరుభూములు ఆక్రమించాలనుకునే ధనికరైతుల ఆటలు సాగనివ్వకూడదు.

తలమంచిహరిజనుల ఆలయ ప్రవేశం

రైతు - కూలీల ఐక్య కృషి

తలమంచి, మార్చి 11

నెల్లూరు జిల్లా తలమంచి గ్రామములో కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన రైతు - కూలీలలో ఐక్యత సాధించబడింది.

ఇదివరకు గ్రామంలో ఎకరానికి 18 తూములు కౌలురేటుఉండేది. రైతులు ఆరేటును 18 నుండి 10 తూముల వరకు తగ్గించారు. ఇదివరకు రోజుకు ఒకముంత ధాన్యంకూలిగా ఉండేది. ఇప్పుడు 2 ముంతల ధాన్యంగాని ఒక రూపాయిగాని కూలి యివ్వడానికి అంగీకరించారు.

...ఉగాదిపర్వలో రైతులు - కూలీలు కలిసి ఎర్రబండాలతో వినోదాలు చేస్తూ ఉత్సవంలో పాల్గొన్నారు. కూలీ సంఘ నాయకత్వాన హరిజనులు వేర్పుగా ఆలయంలో ప్రవేశించారు.

బెజవాడలో ఫౌండ్రీ మూసివేత

బెజవాడ, మార్చి 12

యూనివర్సల్ ఇంజినీరింగు కంపెనీ కార్మికులు సంవత్సరం నుండి తమకు రూపాయకు 0-4-0 జీతాలు పెంచాలనియు, కరువు భత్యం రు 25-0-0 ఇవ్వాలనియు (ఇప్పుడు కరువుభత్యమసలేలేదు), 3 నెలల జీతం బోనస్సుగా యివ్వాలనియు, శెలవులు, మందుల, బట్టల సౌకర్యములు కలుగ చేయాలనియు కోరుచున్నారు.

కార్మికులలోనున్న ఐకమత్యముచెడగొట్టి వారి కోర్కెలను యివ్వకుండా తప్పించుకోవాలని యజమాని చాలా ప్రయత్నించాడు.

10-3-47 తేదీన టర్నరు దుర్గారావును షాపు చెడగొట్టాడనే సాకుతో, విచారించకుండా, పనినుండి తీసివేశారు. కార్మికులందరూ దీనిని ఎదుర్కొంటానికి తయారగుచుండగా, యీరోజు మూడువందలుగామున్న రోజుకూలీలకు పనిలేదనిచెప్పి, నెలజీతాంవారికీ, రోజుకూలీలకు తగవు పెట్టుచూ ఫౌండ్రీని మూసివేసినారు. రోజుకూలీలలో 6 మైళ్ళనుండి నడిచివచ్చినవారు గలరు. అసలే ఈ కరువుకాలంలో తిండికి జరగక కార్మికులు ఒక ప్రక్కన మలమల మాడిపోవుచుండగా, రెండవప్రక్కన యజమాని ఫౌండ్రీని మూసివేసి కార్మికులను యింకా మాడ్చుతున్నాడు గాన ప్రభుత్వము వెంటనే కల్పించుకొని ఫౌండ్రీని తెరిపించవలెననియు, అందుకొరకు సోదరకార్మికులందరూ ఆందోళన చేయవలసినదిగా, బెజవాడ ఇంజనీరింగు వర్కర్సు యూనియన్‌వారు కోరుచున్నారు.

ఆహారసంక్షోభం - ప్రజలఆందోళన

యల్లాయిపాలెం, మార్చి 8

కంట్రోలువస్తువులు స్టోర్సు ద్వారా పంచరాదని యల్లాయిపాలెం ఆహారకమిటీ అభ్యంతరం పెడుతోంది. పంపకంచేసే అధికారం దొంగవ్యాపారం సాగించే వ్యక్తికి ఇవ్వాలని కోరింది. తాలూకా సప్లయి ఆఫీసరు ఆహార కమిటీ మద్దతు యిస్తున్నారు. ఇందుపై గ్రామస్తులు అసమ్మతి తెలియచేస్తూ 1 వ తేదీ రాత్రి 300 మంది ప్రజలతో బహిరంగ సభ జరిపారు. ఆహారకమిటీ అక్రమాలను ఖండిస్తూ కమిటీని రద్దుచేసి కొత్తకమిటీ వేయాలని తీర్మానించారు. కంట్రోలు వస్తువులు స్టోర్సు ద్వారానే పంచాలని ఒక మహజరువ్రాసి ప్రజలంతా నిన్న తాసీల్దారు వద్దకు రాయబారం వెళ్ళారు.

ఈ విషయం తాలూకా ఆహారకమిటీ సభ చర్చిస్తుందనీ, ఈలోగా స్టోర్సులో నిల్వవున్న చక్కెర వగైరా సరుకులు ప్రజలకు పంచవచ్చనీ చెప్పారు.

కొండపల్లి కమిటీ అవకతవకలు

కొండపల్లి, మార్చి 14

కంట్రోలు వస్తువుల పంపకంలో కొండపల్లి ఆహారకమిటీచేసే అక్రమాలను నిరసిస్తూ 2 వ తేదీన బహిరంగసభ జరిగింది. డి. వెంకటేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు. పి. ధర్మారావుగారు ఉపన్యసిస్తూ ఆహారకమిటీకి వచ్చిన సరుకు సక్రమంగా పంచబడటంలేదనీ, అందులో కొంతభాగం నైజాం దొంగమార్కెట్‌లోకి పోతున్నట్లు తెలుస్తున్నదనీ చెప్పారు. ఆహారకమిటీ ఈ అక్రమాలు జరగకుండా చర్య తీసుకోవాలని కోరారు. 200 మంది సంతకాలతో ఒక మహజరు విన్న ఆహారకమిటీ అధ్యక్షునికి అందచేశారు

రెంటపాళ్ల కమిటీ కార్యదర్శి రాజీనామా

రెంటపాళ్ళ, మార్చి 6

రెంటపాళ్ళ ఆహారకమిటీ ప్రజల అవసరాలను గూర్చి ఇప్పటికి 12 తీర్మానాలు చేసి పంపినా అధికారులు నిర్లక్ష్యం వహించి ప్రజావసరాలను తీర్చనందున కార్యదర్శిగా తాను చేయగలిగిందేమీ లేదని తమ పదవికి రాజీనామా ఇచ్చినట్లు వెలవర్తిపాటి సత్యనారాయణగారు వ్రాస్తున్నారు.

వేరే రేషన్‌డిపో కావాలి

లింగాలవలస, మార్చి 10

ఉత్తర విశాఖజిల్లా, పాతపట్నం తాలూకా పోలవరం, లింగాలవలస గ్రూపులకు ఒడ్డి శివుడు అనే ఆసామిని, కిరాసిన్, చీనీ, రేషన్ డిపో కీపరుగా పై అధికారులు నియమించారు.

లింగాలవలస గ్రూపుకు ప్రత్యేకం ఒక రేషన్‌డిపో యివ్వించవలసినదని పై అధికారులకు ప్రజలు విన్నవించారు. అందుకు తాలూకా సప్లయి ఆఫీసరు సమ్మతించి లింగాలవలస గ్రూపు ఆహార కమిటీచే ఒక దరఖాస్తును తీసుకొని వెళ్ళారు ఈ సంగతి మొదటి డిపో కీపరుకు తెలిసి అప్పుడే వీలు అయినంత లాభం రాబట్టుకోవాలని మూడు మాసాలనుండివచ్చిన చీనీ, కిరాసిన్, అంతా దొంగవర్తకం చేస్తున్నాడు. బీద ప్రజలు, రైతులు మందుకయిన చీనీలేక, ఎర్రకిరసనాయిలయినా, లేక చాలా ఇబ్బందిపడుతున్నారు. సబ్‌కలెక్టరుకు గ్రామస్తులంతా ఒక మహజరుద్వారా తమ ఇబ్బంది తెలియజేసుకొన్నారు. కాని, ఇంతవరకూ పై అధికారులు ఎట్టి చర్య తీసుకొవలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే తగిన చర్య తీసుకొని ప్రజల యిబ్బందులు తీర్చాలని యస్. ధిల్లేశ్వరరావుగారు వ్రాస్తున్నారు.

పేదకూలీలను మోసంచేస్తున్నారు

వెంగళమ్మచెర్వు, మార్చి 4

ఈ గ్రామమునకుచేరిన మూడు గ్రామముల జనసంఖ్య 2076 మంది ఈ గ్రామాల ప్రజలకు బుక్కపట్నములో కోటాగుడ్డను ఇచ్చులాగున పై అధికారులు ఏర్పాటుచేసియున్నారు. ఈ గ్రామాలకు రేషనుకార్డు పద్ధతి లేదు. గ్రామమునసబు ఇచ్చే చీటీలకు బట్టను ఇచ్చుచున్నారు. బట్టలవర్తకులకు వారిపేరిట పూర్తికోటావ్రాసి వారికిమాత్రము 1, 2, గజములు మాత్రమే ఇచ్చి మిగిలినది వారి ఇష్టాలకు అమ్మి అమాయక ప్రజలను మోసపుచ్చుచున్నారు. ఈ అమాయక ప్రజలు బట్టలులేక అష్టకష్టములకు గురియగుచున్నారు. పై అధికారులు ఈ అక్రమాలను విచారించి బీదప్రజలకు వారికోటాను పూర్తిగా ఇప్పించవలెనని కోరుచున్నానని బి. వి. నాగయ్యగారు వ్రాస్తున్నారు.

కమ్యూనిస్టు పార్టీనిధికి ఆంధ్ర ప్రజల కానుకలు

ఘంటశాల

కృష్ణాజిల్లా ఘంటశాల గ్రామకూలీలు 39 రూ॥ గ్రామరైతులు, చేనేత పారిశ్రామికులు కలసి 125 రూ॥ కమ్యూనిస్టుపార్టీనిధికి వసూలుచేసి యిచ్చారని కామ్రేడ్ చింతలపాటి రామమూర్తిగారు తెలియజేస్తున్నారు.

కొణిజర్ల

నందిగామ తాలూకా కొణిజర్ల గ్రామములో పార్టీసభ్యులు పార్టీనిధికి అపీలు చేయగా గ్రామప్రజలు అతి ఉత్సాహంతో 500 రూపాయలు చందాలు వేశారు. ఈసందర్భంలో యన్. రంగారావు అనే యువకుడు తనంతట తానుగావచ్చి స్వీకరించవలసిందిగా మూడు రూపాయలు కామ్రేడ్సుచేతిలో ఎంతో ఆప్యాయంగా పెట్టాడు. ఇప్పటివరకు పై గ్రామములో పార్టీ కార్యాలయానికి ఈవిధంగా చందాలు జేశాయని స్థానికపార్టీ ఆర్గనైజరు కామ్రేడ్ బోధాయనాచార్యులు తెలియజేస్తున్నారు.

శ్రీ నంబూరు రంగారావు	3 0 0
శ్రీ నంబూరు జానయ్య (వాగ్దానం 200 రూ)	100 0 0
నంబూరు అప్పారావు	20 0 0
నంబూరు వరదయ్య	20 0 0
నంబూరు నారాయణ	25 0 0
నంబూరు లక్ష్మయ్య	10 0 0
అకుల పర్వతాలునాయుడు	10 0 0
నల్లమల చినలక్ష్మయ్య	25 0 0
మల్లెం ముక్కంటాయాచార్యులు	5 0 0
అకుల పర్వతాలు (డ్రైవర్)	1 0 0
గుమక్క అప్పారావు	1 0 0
భీమవరపల్లి గోపయ్య	1 0 0
బోటంపూడి తిరుపతయ్య	1 0 0
బావా వెంకయ్య	1 0 0
దేవభక్తిని అప్పయ్య	5 0 0
చుండు రామచంద్రయ్య	25 0 0
కటకం గురువయ్య	25 0 0
భోగం రాఘవయ్య	0 2 0
	363 2 0

పెదవడ్లపూడి

గుంటూరుజిల్లా పెదవడ్లపూడి గ్రామములో పార్టీనిధికి యిచ్చినపిలుపును వెంటనే అందుకొని పార్టీ సభ్యులు, యితర అభిమానులు దళాలుగా యేర్పడి వసూళ్ళు ప్రారంభించారు. ఇప్పటివరకు 1900-0-0 రూపాయలు చందాలు పడినాయి అందులో 325-0-0 రూపాయలు వసూలైంది.

జవ్వాది తిరుపతిరావు అనే కాంగ్రెసు అభిమాని ప్రకాశంగారి ఆర్డినెన్సుపట్ల తన తీవ్రఅసమ్మతిని తెలియజేస్తూ పార్టీనిధికి 5-0-0 రూపాయలు యిచ్చారు.

పచ్చల తాడిపర్రు రైతు విరాళం

పచ్చల తాడిపర్రు గ్రామంలో సామాన్య రైతుకుటుంబమునకు చెందిన శ్రీ దాసరి ఆదెయ్యగారు "రైతుకూలీలశ్రేయస్సుకొరకు ఎంతో త్యాగనిరతితో పనిచేస్తున్న కమ్యూనిస్టు పార్టీ"పట్ల అభిమానంగా ఉంటున్నారు.

నేటి ఆర్డినెన్సు రాజ్యములో కమ్యూనిస్టు పార్టీ ఎదుర్కొనవలసిన క్లిష్టపరిస్థితులను కళ్ళార చూశారు. పార్టీనిధికి కామ్రేడ్ సుందరయ్య పిలుపు వినగానే "ఇదిగో నా శక్తి కొలది సహాయం" అంటూ 200-0-0 గ్రామ కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి చేతికిచ్చి కష్టజీవుల పార్టీపట్ల తన గాఢాభిమానాన్ని చూపెట్టారు.

రాజోలు తాలూకా రజకుల సమ్మె నిర్ణయం

వస్తువులు దొరకనందున

రాజోలు, మార్చి 8

ఆంధ్రరాష్ట్ర రజక సేవా సంఘం కార్యదర్శి లంక పేరయ్య, రాజోలు గ్రామ సంఘం కార్యదర్శి సోంపల్లి సుబ్బారావుగార్లు క్రింది ప్రకటన చేస్తున్నారు:

సుమారు రెండుమాసములనుండి చాకలి సోడా దొరకక మిక్కిలి యిబ్బంది కలుగుచుండుటచేతను, సోడా వర్తకులు తమదగ్గర సరుకును బ్లాకులో మిక్కిలి హెచ్చు ధరలకు అమ్ముచూ బాధపెట్టుచుండుటచేతను, ఈ విషయమును తహసిల్‌దారుగారు మొదలగు స్థానిక అధికారులకు ఎంత మొరపెట్టుకొన్నా ఆలన చేయకపోవుటచేతను, రాజోలు పరిసర గ్రామ రజకులందరు కొన్నిరోజులలో వృత్తిపనులు కట్టివేయుటకు తీర్మానించుకొన్నట్లు తెలుస్తున్నది.

ఇందువలన బీదలగు రజకుల దైనిక జీవితమునకు దెబ్బ తగులకుండునట్లున్నూ, ప్రజారోగ్యమునకు భంగము వాటిల్లకుండునట్లున్నూ రాజోలు తాలూకా అధికారులు, ప్రజా నాయకులు తగు శ్రద్ధ వహించి రజకులకు సోడా సీలింగు రేటుకు సప్లయి చేయించి, వారి వృత్తి పనులు సాగునట్లు ఏర్పాటుచేయించాలని కోరుచున్నాము.

అమెరికా అధ్యక్షుని నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుత గ్రీసు ప్రభుత్వం దేశంలో అత్యధిక సంఖ్యాకులకు ప్రాతినిధ్యం వహించుట లేదట అది లోపాలు చేసినవుంటే ఉండవచ్చు. వాటిని సరిదిద్దుకోడానికి తోడ్పడతామన్నాడు.

టర్కీని కాపాడవలసిన బాధ్యత కూడా తమదేనట

"గ్రీసు ప్రక్కనే ఉంది టర్కీ. టర్కీ స్వాతంత్ర్యమూ, ఆర్థిక భద్రతకూడా ప్రపంచశాంతికి ప్రధానమయినవే. గ్రీసు అనుభవించిన బాధలు టర్కీకి ప్రాప్తించలేదు. అయినా టర్కీకూడా అమెరికా సహాయాన్ని కోరుతోంది.

"ఈ రోజుల్లో దేశభద్రతకు కావలసిన ఆధునిక సౌకర్యాల నన్నిటినీ (కొత్త యుద్ధపరికరాలువగైరా) కలిగించవలసిందని యుద్ధం పూర్తి అయినదగ్గర్నుంచీ బ్రిటన్ అమెరికాలను కోరుతూ వచ్చింది. బ్రిటన్ సహాయం చేయలేననింది. కాబట్టి గ్రీసు లాగానే టర్కీ ఉనికికి కావలసిన సహాయం కూడా అమెరికాయే చేయాలిని," అని ట్రూమన్ అన్నాడు.

సోవియట్‌పై విసురులు

ఈ చర్యల ఫలితంగా ఏర్పడే పరిస్థితులను తాను గుర్తిస్తున్నానంటూ ట్రూమన్ ఇలా అన్నాడు:

"ఒక దేశంపై మరొకదేశపు ఒత్తిడి లేనటువంటి వ్యవస్థను స్థాపించడమే అమెరికా విదేశాంగ విధానపులక్ష్యము. జర్మనీ, జపానులను ప్రతిఘటించి పోరాడింది కూడా ఈ ఆశయంకోసమే. ఈనాడు, ఆయా దేశ ప్రభుత్వాల స్వతంత్రాధికారాలను, స్వతంత్ర సంస్థలనూ కాపాడడానికి తోడ్పడకపోతే ఈ ఆశయాన్ని సాధించలేము.

"కొన్ని దేశాలు, కొన్ని ఉద్యమాలు ఇతర దేశప్రజల స్వాతంత్ర్యాన్ని హరించి వారిపైస్వల్పమైనారిటీవర్గ నిరంకుశ ప్రభుత్వాలను రుద్దుతున్నారు. పోలెండు, రుమేనియా బల్గేరియా దేశాల్లో అదేజరిగింది. మరి కొన్నిదేశాల్లో కూడా ఇలాంటి పరిస్థితులే ఏర్పడుతున్నాయి. దీనివల్ల అంతర్జాతీయ శాంతికి, మిత్రరాజ్యభద్రతకూ ప్రమాదం. అమెరికా దీనిని తీవ్రంగా ఖండించింది.

"ఈవిధమైన మైనారిటీవర్గ (కమ్యూనిస్టులను ఉద్దేశించి) నిరంకుశత్వాన్ని ప్రతిఘటిస్తున్నప్రజలకు అన్నివిధాల తోడ్పడటం తన విద్యుక్తధర్మంగా అమెరికా స్వీకరించాలి. అలాచేయడంవల్లనే మిత్రరాజ్య ప్రణాళికను అమలు జరపగలం," అని యూరప్‌లో ప్రజాతంత్రవ్యతిరేకవర్గాలను బలపరచాలన్న తన నిర్ణయాన్ని ట్రూమన్ వివరించాడు.

గ్రీసు, టర్కీల్లో ఇప్పుడున్న ప్రభుత్వాలు పడిపోతే, ఆ దేశాలే కాకుండా మధ్యప్రాచ్యమంతాకూడా కమ్యూనిస్టుల వశమైపోతుందనీ, పడమటి దేశాలకూ, తూర్పు దేశాలకూ ఘోరప్రమాదం సంభవించి, మిత్రరాజ్యవిజయమే పీటగలిసే పరిస్థితులేర్పడుతాయనీ ట్రూమన్ బెదిరింపులు కురిపించాడు.

అందువల్ల గ్రీసు టర్కీలకు 1948 జూన్ 30 నాటికి మొత్తం 40 కోట్ల డాలర్ల సహాయం చేయాలనీ, ఆ రెండుదేశాలకూ కావలసిన ప్రభుత్వ, మిలిటరీ నిపుణులను పంపాలనీ కోరాడు.

అమెరికా మిలిటరీ బలాల హెచ్చింపు

లండన్, మార్చి 12

ఒకవైపు సోవియటు సేనలను తగ్గించి, సైనికులను ఇళ్ళకు పంపుతూంటే, మరొకవైపు అమెరికా తన మిలిటరీ బలాలను హెచ్చిస్తూందని మాస్కోరేడియో ఖండించింది.

"1948 లో మొత్తం సోవియటు బడ్జటులో మిలిటరీకింద ఖర్చు నూరింట 60 వంతులు. ఇప్పుడది 18 వంతులు మాత్రమే.

"అమెరికాలో 1939 లో మిలిటరీ ఖర్చు బడ్జటులో నూరింట పదకొండు వంతులు మాత్రమే ఉండేది. ఈనాడు మొత్తం బడ్జటులో మూడోవంతు మిలిటరీకే వినియోగింప బడుతూంది.

"జర్మనీ లొంగిపోయిన తరువాత ఆరు వారాల్లో సోవియటు సేనల్లో 13 తరగతుల సైనికులను ఇళ్ళకు పంపారు" అని మాస్కో రేడియో ప్రకటించింది.

జాతి జీవించి వుండాలంటే ఐక్యత అత్యవసరం

సంస్థానపోరాటాలకు స్వశక్తిమీద ఆధారపడాలి

ఆచార్య కృపలానీ ఉపన్యాసం

తిరువేంద్రం, మార్చి 12

అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు కృపలానీ నేడు మధ్యాహ్నం విమానంలో తిరువేంద్రంవచ్చారు. స్టేషనులో సంస్థాన ప్రజామండలి నాయకులు ఘనమైన స్వాగతము ఇచ్చారు.

సాయంకాలం రైల్వేస్టేషన్ మైదానంలో బ్రహ్మాండమైనసభ జరిగింది. శ్రీయుత కృపలానీ ఐక్యత ఈనాడు మనదేశంయొక్క జీవన్మరణ సమస్య అని చెప్తూ ఈవిధంగా ఉపన్యసించారు.

"అసమం కాంగ్రెసువాదులలోనైనా ఐక్యత వుండాలి. ఏమంటే వారు కలిసి దెబ్బలు తిన్నారు. జైళ్ళకెళ్ళారు. బోషలిష్టులు, ఇతరులతో వారికి భేదాలున్నాయంటే అర్థం చేసుకోవచ్చు. కాని కాంగ్రెసువాదులే కయ్యమాడుకుంటున్నారు. చిన్నచిన్న కారణాలకే కక్షమారుకుంటారంటే బ్రిటిష్‌వాళ్ళు పోయినా మనకు స్వతంత్రం వచ్చినట్లుకాదు. బ్రిటిష్‌వాళ్ళు దేశం వదలిపోతున్నారు. మనం ఒక జాతిగా జీవించాలంటే నేడు మనలో ఐక్యత అవసరంలేకుంటే అంతరించిపోతాం.

"భారతదేశం ఏకంగా వున్నప్పుడు ప్రపంచ నాగరికతకు మార్గం చూపించాం. అంతఃకలహాలపాలయినప్పుడు దేశం దిగజారి పోయింది.

"మన రాజకీయ పోరాటంలో ఐక్యత, నిర్మాణం అత్యవసరాలు. బహిరంగసభలు పెట్టడం, నినాదాలివ్వడం నిర్మాణం కాజాలదు. పటిష్టంగా నైనందిన కార్యక్రమం నడిపించుకోవడంలో నిర్మాణం ఏర్పడి బలపడుతుంది.

"భారతదేశానికి స్వతంత్రంవస్తే సంస్థానాలకి వస్తుంది. కనక తొందరపడకండి. అల్లాగని మీ పోరాటం మీరు మానకూడదు. కాంగ్రెసు మీపోరాటాలకు నైతిక సహాయం ఇస్తుంది. ఇప్పటిమట్టుకు సంస్థాన ప్రజలు తమ పోరాటాలను తమ బలంమీదనే ఆధారపడి నడుపుకోవాలి."

బాధ్యతాయుత ప్రభుత్వం మైసూర్‌లో ఏర్పడాలి

స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గతీర్మానం

బెంగుళూరు, మార్చి 11

మార్చి 8, 9 తేదీలలో బెంగుళూరులో జరిగిన మైసూరు సంస్థానకాంగ్రెసు కార్యవర్గసమావేశంలో మైసూరులో బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడాలనీ, మైసూరుమంది ప్రజలచేత యెన్నుకోబడిన ప్రతినిధులనే రాజ్యాంగసభకుపంపించాలనీ తీర్మానించారు. తీర్మానంలో ఈ విధంగా వుంది.

"సార్వభౌమాధికారాలు రద్దు అవుతాయంటూ అట్లీ చేసిన ప్రకటన మైసూరులో వెంటనే బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పరచడానికి అవసరాన్ని కలిగిస్తుంది. సంస్థానాలు రాజ్యాంగ సభలో పాల్గొనాలి. అవి యూనియన్‌లో అవిభాజ్యములయిన భాగాలుగా ఏర్పడాలి. ప్రజల అనుమతి లేనిదే బ్రిటిష్ ప్రభుత్వంతో చేసుకొనే ఒడంబడికలు చెల్లకూడదు.

"రాజ్యాంగ సంస్కరణల విషయమై మైసూరు దివాను ప్రచురించిన ప్రకటన అనవసరం. ప్రభుత్వం వెంటనే సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వం సంస్కరణల ప్రత్యేక్యము అని ప్రకటించాలి. ఆ పునాది మీద రాజ్యాంగం తయారు చేసేటందుకై ప్రజాప్రతినిధులతో ఏర్పడ్డ రాజ్యాంగసభను ఏర్పరచాలి."

బజార్‌పూర్‌లో సత్యాగ్రహం

బజార్‌పూర్ సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పరచేటందుకు ఏర్పాట్లుచేయక పోతే 15 రోజులలో సత్యాగ్రహం చేస్తామని సంస్థాన ప్రజామండలి ఇదివరలో ప్రకటించింది. ఆ ప్రకటనను సంస్థానాధీశుడు మన్నించకపోవడంచేత గడువుపూర్తికాగానే ప్రజామండలి సత్యాగ్రహం ప్రారంభించింది.

జయపూర్ నుండి రాజ్యాంగసభకు ప్రతినిధులు

న్యూఢిల్లీ, మార్చి 12

జయపూర్ స్టేట్‌కౌన్సిలు ప్రజామండలి ప్రతినిధి పండిట్ హీరాలాల్‌శాస్త్రిని, కౌన్సిల్‌లోని సర్దార్‌పార్టీ ఉపనాయకుడు రాజబహదూర్ సర్దార్‌సింగ్‌ను రాజ్యాంగసభకు ప్రతినిధులనుగా ఎన్నుకొంది.

జయపూర్ సంస్థానం రాజ్యాంగసభకు ముగ్గురుప్రతినిధులను ఎన్నుకోవాలి. వారిలో ఇద్దరిని మాత్రమే స్టేట్‌కౌన్సిల్ ఎన్నుకొంటుంది.

రాజ్యాంగ సభలో భావనగర్

భావనగర్ సంస్థానం త్వరలో నే రాజ్యాంగసభా కార్యక్రమంలో పాల్గొంటుందని సంస్థాన ప్రభుత్వం నేడు ప్రకటించింది.

రీవా సంస్థానంలో అరెస్టులు-శిక్షలు

ప్రజామండలి అధ్యక్షునికి శిక్ష

జబ్బల్పూరు, మార్చి 12

సంస్థానంవారి ధాన్యసేకరణ విధానాన్ని ధిక్కరిస్తూ ప్రచారంచేశారనీ, నిషేధాజ్ఞను ధిక్కరించారనీ రీవాసంస్థానంలో ప్రజామండలి అధ్యక్షులు యాదవేంద్రసింగ్‌గారికి 6 నెలలు కఠినశిక్ష రు. 1000 లు జరిమానా విధించారు. ప్రజామండలి కార్యదర్శి శివానంద గారికి ఈ సందర్భంలోనే 3 నెలలు కఠినశిక్ష వేశారు. మరి పలుగురు ప్రజామండలి నాయకులను అరెస్టుచేశారు.

కాశ్మీర్ డిటెన్యూల నిరశనవ్రతం

శ్రీనగర్, మార్చి 12

శ్రీనగర్ సెంట్రల్ జైలులోవున్న 56 మంది రాజకీయ ఖైదీలు నేటికి 11 రోజుల నుండి నిరశనవ్రతం సాగిస్తున్నారు. వారిలో ముగ్గురిస్థితి ఆందోళనకరంగా వుంది.

కాంగ్రెసు నాయకులు చాల మంది వారికి ఉపవాసవ్రతం మానవలసిందని టెలిగ్రాము లిస్తున్నారు.

పన్ను జాతీయమహాసభ నాయకుడుఒకరు చనిపోయారనే వార్త పట్టణంలో వ్యాపించి నగరం అంతా కదలిపోయింది. వేలకొలది ప్రజలు జైలు ముందుకువచ్చి తమ నాయకుని 'మృతదేహం' నప్పచెప్పాలని పట్టుపట్టారు. ఆ నాయకుడు ఆరోగ్యంగా వున్నాడని జిల్లా మాజస్ట్రేటు చెప్పినతర్వాత ప్రజలు వెళ్ళిపోయారు.

నిరశనవ్రతం మానారు

మార్చి 12 వ తేదీ సాయంకాలం నిరశనవ్రతం మానివేయబడింది. డిటెన్యూలందరకూ వైద్యుల సలహాప్రకారం సంత్రరసం, పాలు ఇచ్చారు.

లాల్‌సింగు మరణం

జలంధర్‌లో కొట్లాటలు జరిగాయి. సిక్కు నాయకుడు బాబు లాల్‌సింగుగారికి తీవ్రమైన గాయాలు తగిలాయి. ఆయన ఆసుపత్రిలో చనిపోయారు. లాల్‌సింగు జిల్లా కాంగ్రెసు కమిటీ వారితో పాటు శాంతి దళంలో పని చేస్తుండగా ఒకగుంపు దాడిచేసి కొట్టారు.

ప్రభుత్వ విచారణ అక్కరలేదట

మద్రాసు ప్రభుత్వానికి మిల్లుయజమానుల సవాలు

కోయంబత్తూరు, మార్చి 12

కోయంబత్తూరు మిల్లు యజమానులకు, కార్మికులకు మధ్యగల తగాయిదాను విచారించడానికై ప్రభుత్వం నియమించిన కోర్టు ఆఫ్ ఎంక్వయిరీలో పాల్గొనకూడని కోయంబత్తూరు మిల్లుయజమానుల సంఘం తీర్మానించి కార్మికశాఖా మంత్రికి తెలుపుతూ ఇలా వ్రాశారు:

"ప్రభుత్వం తన అధికారాన్ని నిలబెట్టుకొనే, అడ్హుడికేటరుయొక్క మొదటితీర్పును అమలు జరపకుండా కార్మికుల బెదరింపులకు దౌర్జన్యాలకు, దుష్ప్రవర్తనలకు లొంగిపోయింది. ఆ అర్థాలను మరల మార్చుకొని ప్రజలలో తప్పు అభిప్రాయాలకు దారినిచ్చింది. కోర్టు ఆఫ్ ఎంక్వయిరీవారి తీర్పు అలాగే, అది అమలుజరుపుతామని చెప్పనిపోతే దానిలో పాల్గొనడం అనవసరం."

సూరత్‌లో సమ్మె

సూరత్ మునిసిపాలిటి గుమాస్తాలు, ఫైర్‌బ్రిగేడ్, వాటర్‌వర్క్సు పనివారు, ఇతరులు మొత్తం 450 మంది 11 వ తేదీ వుదయం నుండి సమ్మె ప్రారంభించారు. బొంబాయి ప్రభుత్వం తన వుద్యోగులకు ఇస్తున్న పరిమితిలో తమకూ బోనసు నివ్వాలనేది వారి కోరిక.

పైనుంచి కార్మికులను తెచ్చి పనులు జరిపించాలని మునిసిపల్ అధికారులు ప్రయత్నిస్తున్నారు.

సరిహద్దు రాష్ట్రంలో బ్రిటిష్ మిలిటరీ క్యాంపు

ఏర్పడుతుందని లండన్ వార్త అబద్ధమని భారతప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 12

సరిహద్దురాష్ట్రంలో విమానదళానికిబ్రిటిష్ అధికారులు ఒకక్యాంపు ఏర్పరుస్తారని, ఈవిషయమై బ్రిటిష్‌ప్రభుత్వం భారత ప్రభుత్వంతో సంప్రతింపులు నడుపుతున్నదని రాయిటర్ విలేఖరి విన్న వ్రాశాడు.

ఎలాగైనా భారతదేశంలో సైనిక కేంద్రాలను బలపరుచుకొని తమ పెత్తనం చలాయించడానికి బ్రిటన్ చూస్తున్నదనేది లోక విదితమే. అందులో ముఖ్యంగా సరిహద్దులో పీరు సైన్యాన్ని పెంచుతున్నారు. మొన్ననే కాశ్మీర్ సరిహద్దులో బ్రిటిష్ విమాన సైనిక కేంద్రం దృఢపరుస్తున్నారని పామీదత్తు ప్రకటించారు ఇప్పుడు సరిహద్దు రాష్ట్రంలో వీరిలాగే చేయజూస్తున్నారు.

కాని, పైవార్త సరికాదని, బ్రిటన్ తమతో సంప్రతించడంలేదని భారత ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

ప్రజారక్షణ చట్టం వైస్రాయి ఆమోదం

మద్రాసు, మార్చి 12

మద్రాసు కాంగ్రెసు మంత్రివర్గం తెచ్చిన ప్రజారక్షణ చట్టం వైస్రాయి ఆమోదం పొందింది.

బ్రిటిష్ అధీనప్రాంతంలో జర్మన్ సైనికదళాలు

విదేశాంగ మంత్రులసభలో బెవిన్ కుంటిసమాధానం

మాస్కో, మార్చి 12

జర్మనీని మిలిటరీ రహితం చేయడం గురించి ఈ వేళ విదేశాంగ మంత్రుల సమావేశంలో చర్చ సాగింది. ఈ విషయమై పోట్సుడం నిర్ణయాలను బ్రిటన్ అమలు జరపడంలేదనీ, బ్రిటిష్ ఆక్రమిత దేశంలో జర్మన్ సైనికదళాలింకా ఉన్నాయనీ మాలొటావ్ విమర్శించాడు. వానికి సరిగా జవాబు చెప్పక బెవిన్, రష్యాలో ఇంకా ఎంతమంది జర్మన్ ఖైదీలున్నారో ముందు చెప్పండి అని అడిగాడు. సోవియటు అధీన మండలంలోని జర్మన్ ఫ్యాక్టరీలను ఎన్నిటిని రష్యాకు తీసుకుపోయారో చెప్పమన్నాడు. "బ్రిటిష్ ప్రాంతంలో మూడు లక్షల జర్మన్ సైనికులను ఇళ్ళకు పంపాము. మిగిలిన 81 వేల మందీ కార్మిక దళాలుగా బ్రిటిష్ అధికారుల కింద పనిచేస్తున్నారు. డీవిని గురించి గాబరా పడనక్కరలేదని" కుంటిసమాధానం చెప్పాడు. బ్రిటిష్‌ప్రాంతంలోవున్న పోలెండు,యుగోస్లావియా ద్రోహులను గురించి చెబుతూ, వీరినెందుకు ఉపయోగించుకోకూడదో తనకు తెలియడంలేదన్నాడు. వారిని కావలా దళాలుగ ఉపయోగిస్తున్నామన్నాడు.

అగ్రరాజ్య నిర్ణయంప్రకారం సోవియటు ధ్వంసంచేయవలసిన జర్మన్ యుద్ధనావలను సోవియటు ధ్వంసంచేయలేదని ఆరోపించాడు.

బ్రిటిష్ అధీన మండలంలోని గుత్త వ్యాపారసంస్థలను గురించిచెబుతూ, వాటిని వ్యక్తిగత ఆస్తులుగా ఉండనీయకుండా చేయడానికే, బ్రిటిష్ అధికారుల కంట్రోలు కింద అలా సమిష్టి సంస్థలుగా ఏర్పాటు చేశామని వింతసమాధానం చెప్పాడు.

యుద్ధ నష్టపరిహారంకింద జర్మన్ పరిశ్రమలను వశపరచుకుంటే జర్మన్ పునర్నిర్మాణం కుంటుపడి, ప్రజాజీవనందెబ్బ తింటుందనీ, కాబట్టి ఆ ప్లానును మార్చాలనీ సూచించాడు.

జర్మనీ కంట్రోలు కౌన్సిలు రిపోర్టులో వివరాలకు సంబంధించిన విషయాలను సహాయమంత్రులకు విడిచిపెట్టి, విధానాలకు సంబంధించిన వాటినే మంత్రులు చర్చించాలని చివరకొక సూచనచేశాడు.

అమెరికామంత్రి తాను బెవిన్‌తో ఏకీభవిస్తున్నానన్నాడు.

మాలొటావ్ జవాబు

తరువాత మాలొటావ్ మాట్లాడుతూ, బ్రిటిష్ మండలంలో జర్మన్ సైనికులు కార్మిక దళాలుగ ఉన్నాయని బెవిన్ ఒప్పుకున్నాడన్నాడు. "అమెరికా ప్రాంతంలో 8 వేల మంది అలా ఉన్నారు. అది లెక్కలోకి తీసుకోవలసిన సంఖ్యకాదు. కాని, సోవియటు, ఫ్రెంచి మండలాల్లో ఈదళాల అవసరంలేకుండా చేసుకోగలిగాం. అలాంటప్పుడు మిగిలిన ప్రాంతాల్లో మాత్రం వీరినెందుకుంచాలి? ఇలాగే యుగోస్లావియా, పోలెండు ప్రభుత్వాలు అడిగినప్పటికీ, ఆదేశాలకు సంబంధించిన వారిని ఉపయోగించుకోవడం తగునా?" అని విమర్శించాడు.

రష్యాలోని జర్మన్ ఖైదీలను గురించి చెబుతూ, మిగిలిన ప్రభుత్వాలు వివరాలిస్తే సోవియటూ ఇస్తుందన్నాడు.

జర్మన్ నౌకల విధ్వంసన గురించి అన్నాడు. "యంత్రసంబంధమైన [illegible] వల్ల సోవియటు ప్రభుత్వం ఈపని [illegible] పోయింది. ఈ విషయాన్ని డిసెంబరు [illegible] తేదీన బ్రిటిష్ అమెరికన్ రాయబారులకు తెలియజేశాం. త్వరలోనే ఈపని అవుతుంది."

యుద్ధసంబంధమైన పరిశ్రమలవిషయం [illegible] విషయం అసంతృప్తికరంగా ఉందని [illegible] టావ్ వాళ్ళకు నొక్కిచెప్పాడు. [illegible] ప్రజలకు శ్రేయస్కరంగా పరిశ్రమలవిషయం పునరాలోచించడానికి తాను సిద్ధమే [illegible] ఆ పరిశ్రమలు తగినహద్దుల్లో ఉండాలన్నాడు.

కంట్రోలు కౌన్సిలు రిపోర్టులో [illegible] అంశాలను విడదీయకూడదనీ, రిపోర్టుమొత్తానికి మంత్రులే చర్చించాలనీ అన్నాడు. బెవిన్ ఇందుకు అంగీకరించాడు.

అంతటితో సభ రేపటికి వాయిదాపడింది.

లేబరుప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ఓడిపోయింది

లండన్, మార్చి 12

బ్రిటన్‌లో ఇప్పుడేర్పడిన ఆర్థికసంక్షోభ పరిస్థితులను వివరిస్తూ, దాని నెదుర్కోవడానికి అందరూ తోడ్పడాలని లేబరు ప్రభుత్వం ఈవేళ కామన్సుసభలో ఒక తీర్మానం పెట్టింది.

లేబరుప్రభుత్వంపట్ల విశ్వాసరాహిత్యాన్ని తెలుపుతూ చర్చిల్ దీనికొక సవరణ ప్రతిపాదించాడు.

దీనిప్రతిపాదిస్తూ చర్చిల్ ఇలాఅన్నాడు:

"ఈజిప్టు, ఇండియా, బర్మా - సర్వత్రా బ్రిటిష్ అధికారాన్ని, పలుకుబడిని గంగపాలుచేయడమే లేబరు ప్రభుత్వ విధానంగా కనబడుతూంది. ఈజిప్టు, బర్మాలో పీళ్ళువదిలారు. కాని, వదిలిపెట్టవలసిన పాలస్తీనాను పట్టుకొని ప్రాకులాడుతూ, ప్రపంచంలో నవ్వులాట పాలవుతున్నారు," అని అన్నాడు. అన్నిటికన్నా ముఖ్యంగా రష్యాకు కోపంకలిగించకుండా ఉండాలని లేబరు ప్రభుత్వం తంటాలు పడుతుందని వింత వ్యాఖ్యానం చేశాడు.

"విజయానంతరం ప్రజల నందరినీ ఐక్యపరచి ముందుకు పోవలసిన అవసరంఉంది. అలాంటిది లేబరు ప్రభుత్వం తన సోషలిస్టు కార్యక్రమంతో, వర్గవిద్వేషాలను రెచ్చగొడుతూ జాతిని ఛిన్నాభిన్నం చేస్తుందన్నాడు. ప్రపంచంలో బ్రిటిష్ అధికారం అంతాగంగపాలయిందని, ఈ సామ్రాజ్య వాదిని వాపోయాడు.

ఇలాంటి ప్రభుత్వంతో కలిసి సంయుక్త ప్రభుత్వంలో ఉండాలనే ఉద్దేశం తమకు లేదన్నాడు.

ఆర్థర్‌గ్రీన్‌వుడ్ మాట్లాడుతూ చర్చిల్‌తో సంయుక్త ప్రభుత్వం ఏర్పరచాలన్న ఉద్దేశం ఎవరికీ లేదన్నాడు. చర్చిల్ చరిత్ర తెలిసినవారెవరూ, శాంతసమయంలో అతనికిఅధికారం అప్పగించడానికి ఒప్పుకోరన్నాడు.

చర్చను అట్లీ ముగించాడు. పరిశ్రమలను జాతీయం చేయడం, ప్రజాజీవితాన్ని సుఖవంతం చేయడానికే ఉద్దేశించబడిందన్నాడు.

చర్చిల్ విశ్వాసరాహిత్య తీర్మానం 198—374 వోట్లతో ఓడిపోయింది. ప్రభుత్వతీర్మానం 371—204 వోట్లతో నెగ్గింది.

లిబరల్‌పార్టీవారు చర్చిల్ తీర్మానంపై తటస్థంగా ఉన్నా, ప్రభుత్వ తీర్మానానికి వ్యతిరేకంగా వోటుచేశారు.

Edited, Printed & Published by Katragadda Rajagopala rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada.

END OF ISSUE